# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది. **29-12-2008** సోమవారం ఉదయం గం.**10.30** ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, — సెక్రటరీ,
విజయవాడ, తేది: **20-12-2008.** — విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎజెండా</u>

**1/366**-ది.**24-10-08** శుక్రవారం ఉదయం గం.**10.30**ని॥లకు జరిగిన సాధారణ మరియు ది.**20-11-2008** గురువారము ఉదయం గం.**11.00**లకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/367**-విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/368**- శ్రీ గోకరాజు గంగరాజు, కృష్ణా డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ది.**18-9-08** గల లేఖలో వారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి సహాయంతో ఇండోర్ క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్స్ నిర్మించుటకు తీర్మానించి నారనియు కనుక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వాయువ్య దిక్కున KDCA-DV కృష్ణ మెమోరియల్ క్రికెట్ అకాడమీకి ప్రక్కన, హ్యాండ్ బాల్ ఏరియా వెనుకవున్న ఖాళీ స్థలములో **60** x 170 = 1133 చదరపు గజముల స్థలమును వారికి కేటాయించవలసినదిగా కోరియున్నారు. మరియు వారు సుమారు రూ.**25** లక్షలు ఖర్చుచేసి నేషనల్ మరియు ఇంటర్నేషనల్ క్రికెట్ క్రీడాకారులను తయారు చేయుటకు పథకము తయారు చేసినట్లు, విజయవాడ నగరపాలక సంస్థ వారి రూల్స్ మరియు రెగ్యులేషన్స్‌కు బద్దులమై ఉండెదమని తెలిపినారు.

దరిమిలా సదరు విషయమును పరిశీలించగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వాయువ్య దిక్కున **60** x 150 = 1000 చదరపు గజముల ఖాళీ స్థలము కలదు. కనుక సదరు **1000** చదరపు గజముల స్థలమును కృష్ణా డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారికి కేటాయించు విషయములో తగు నిర్ణయము చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి**2-40416/07**).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**348**, తేది: **24-10-2008** నందు వాయిదా వేయడమైనది)

**4/369**-విజయవాడ నగరపాలక సంస్థ వారి ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఒలింపిక్ భవనమును నిర్మించుటకు గాను **1000** చ.గ.ల స్థలమును జిమ్ భవనము ప్రక్కగా మహాత్మా గాంధీ రోడ్డు వైపునకు వచ్చునట్లుగా కేటాయించ వలసినదిగా శ్రీ మాగంటి వెంకట నరసింహా రావు గారు, **17**వ డివిజన్ కార్పోరేటర్ గారు ప్రతిపాదించినారు.

సదరు స్థలము కేటాయింపుకై సి.ఆర్. నెం.**21**, ది.**29-05-2006** ప్రకారం ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.

ప్రస్తుతము ఈ స్థలము నందు కార్పోరేషన్ వారి వాటర్ ట్యాంక్ నిర్మాణము జరుగుచున్నది. కావున ఒలింపిక్ భవనమునకు స్టేడియం పడమర ప్రక్కన **1000** చ.గ.ల స్థలమును కమీషనర్ గారు మరియు డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్సు వారు పరిశీలించి ఈ స్థలమును ఎటువంటి ఆటలు మరియు క్రీడలకు అవరోధము కల్గకుండా ఒలింపిక్ భవనమును నిర్మించుటకుగాను తదుపరి చర్యల నిమిత్తము ఆఫీసు సూచనను కౌన్సిల్ ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.డి.ఎస్.**148320/08**).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**361**, తేది: **24-10-2008** నందు వాయిదా వేయడమైనది)

5/370- జనరల్ మేనేజర్, టెలికం డిస్ట్రిక్ట్, విజయవాడ ది.2.8.99 గల లేఖ ద్వారా అజిత్‌సింగ్ నగర్‌లో టెలిఫోన్ ఎక్స్చేంజి భవనం నిర్మించుటకు 1500 చ.గ. ల స్థలము కేటాయించవలసినదిగా, స్థలము ఖరీదుకు రెవిన్యూ శాఖ వారు నిర్ణయించిన విధంగా చెల్లించగలమని తెలిపివున్నారు.

కార్పోరేషన్ వారు తమ తీర్మానం నెం.266 ది.24.10.2000 లో అజిత్‌సింగ్ నగర్ బ్లాక్ నెం.94, 96, 97, 99 ఎల్.పి.నెం.47/74 లోని 1356 చ.గల స్థలమును టెలికం శాఖ వారికి మార్కెట్ రేటు చెల్లించు పద్ధతిపై, కమ్యూనిటీ హాలు ఖరీదు ఇంజనీరింగు శాఖ వారు నిర్ణయించిన విధంగా చెల్లించు పద్ధతిపై ప్రభుత్వం వారి అనుమతికి లోబడి కేటాయించబడునని తీర్మానించివున్నారు. జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా వారు తమ లేఖ నెం.H2-4851/02 ది.23.8.02 లో, అజిత్‌సింగ్ నగర్ ఎల్.పి.నెం.47/74 లోని స్థలమునకు చ.గ. రూ.2000/-లు గా నిర్ణయించినారు.

అయితే డిప్యూటీ జనరల్ మేనేజర్ (Plg.) B.S.N.L. వారు తమ లేఖ ది.2.6.04 గల లేఖలో ఎల్.పి.నెం.47/74 లోని 500 చ.గల స్థలము లీజు క్రింద కేటాయించి, పుష్కరాల దృష్ట్యా ముందుగా అప్పగించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ఈ కార్యాలయపు లేఖ నెం.23612/99 ది.23.7.04 ద్వారా అజిత్‌సింగ్ నగర్‌లోని ఎల్.పి.నెం.47/74 లోని 500 చ.గల స్థలము లీజుపై కేటాయించి ఈ క్రింది షరతులపై స్థలము ముందుగా అప్పగించడమైనది.

1. సదరు స్థలము లీజుపై స్థాయి సంఘం / కౌన్సిల్ ఆమోదమునకు లోబడి కేటయించడమైనది.
2. B.S.N.L. వారు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఇచ్చు లీజు కండిషన్స్ కి బద్ధులై వుండవలెను.
3. విజయవాడ నగరపాలక సంస్థ వారికి సదరు ఉత్తర్వులు రద్దుపరచి స్థలము తిరిగి స్వాధీనపరచుకొను హక్కులు వున్నవి.

సదరు స్థలము అజిత్‌సింగ్ నగర్ బ్లాక్ నెంబర్లు 97 మరియు 94 మధ్య లేఅవుట్ ఖాళీ స్థలము అయివున్నది. B.S.N.L. వారు మొత్తం 467 చ.గల స్థలము (53'-6" x 78'-6") స్వాధీన పరచుకొని ప్రహరీగోడ నిర్మాణం చేసివున్నారు. సదరు స్థలములో B.S.N.L. టవర్ ఏర్పాటు చేసివున్నారు.

అయితే B.S.N.L. వారు ఇప్పటివరకు విజయవాడ నగరపాలక సంస్థకు ఎటువంటి అద్దెను చెల్లించి యుండలేదు. సదరు స్థలము లీజు అద్దెను నిర్ణయించుటకు రెవిన్యూ శాఖ వారికి పంపగా వారు సదరు స్థలము అద్దె జూలై 2004 సంవత్సరం నుండి సంవత్సరమునకు లక్ష రూపాయలుగా నిర్ణయించి ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3 శాతం అద్దె పెంపుదలపై స్థాయి సంఘం వారి అమోదం నకు లోబడి నిర్ణయించవలసినదిగా తెలిపివున్నారు.

కావున అజిత్‌సింగ్ నగర్, ఎల్.పి.నెం.47/74 లో బ్లాక్ నెం.97 మరియు 94 మధ్యన B.S.N.L. వార్కి లీజుపై కేటాయించిన 467 చ.గల స్థలమునకు సంవత్సరమునకు అద్దె లక్ష రూపాయలుగా జూలై 2004 నుండి వసూలు చేయుటకు మూడు సంవత్సరముల తదుపరి జూలై 2007 నుండి సదరు అద్దెను 33 1/3 శాతం పెంచి వసూలు చేయుటకు స్థాయి సంఘం వారి అమోదం కోరుచు వుంచగా స్థాయీ సంఘం వారు తమ తీర్మానం నెం.183 ది.29.8.08 గల తీర్మానంలో ఏ ఏ టెలిఫోన్ కంపెనీలకు ఏ ఏ ప్రదేశాలలో ఎంత స్థలాన్ని లీజుకు ఇవ్వడమైనది? ఏ ఏ టవర్లు, ఎక్కడ ఎప్పుడు నెలకొల్పారు? వాటి నుండి ఎంత రుసుము వసూలు జరుగుచున్నది? తదితర వివరాలతో తదుపరి కౌన్సిల్ సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించివున్నారు.

ఇందుపై తెలియచేయునది, విజయవాడ నగరపాలక సంస్థ వారు అజిత్‌సింగ్ నగర్‌లో పైన తెలిపిన స్థలము మినహా ఇతర ప్రదేశాలలో టెలిఫోన్ కంపెనీలకు స్థలాలు లీజుకు ఇచ్చియుండలేదు. మరియు వివిధ టెలిఫోన్ కంపెనీల వారు భవనాలపై ఏర్పాటు చేయు టవర్స్ ప్రభుత్వం గారి మెమో నెం.2371/2002-1, M.A. ది.27.2.2002 మొదలయిన వాటి ప్రకారం మంజూరు చేసిన మినహాయింపు ప్రకారం ఏర్పాటు చేయబడుచున్నవి. కావున వివిధ టెలిఫోన్ కంపెనీలు ఏర్పాటు చేయు టవర్స్ నుండి ఎటువంటి రుసుము వసూలు చేయబడుటలేదు.

కావున అజీత్‌సింగ్ నగర్, ఎల్.పి.నెం.47/74 బ్లాక్ నెం.97 మరియు 94 మధ్యన B.S.N.L. వారికి లీజుపై కేటయించిన 467 చ.గల స్థలమునకు సంవంత్సరమునకు అద్దె లక్ష రూపాయలుగా జూలై 2004 నుండి వసూలు చేయుటకు మరియు ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3 శాతం అద్దె పెంపుదల చేయుచూ తదుపరి జూలై 2007 నుండి సదరు అద్దెకు 33 1/3 శాతం పెంచి రూ.1,33,330/-లు వసూలు చేయుటకు కార్పోరేషన్ వారి అమోదం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి1-23612/99)

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.362, తేది: 24-10-2008 నందు వాయిదా వేయడమైనది)

**6/371-** శ్రీ ఎ.రమణా రావు (అర్జున మరియు ద్రోణాచార్యుల అవార్డు గ్రీహీత) ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ వారు తమ లేఖలో వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవాడ నందు నైపుణ్యము కలిగిన యువ క్రీడాకారులను తయారు చేయుటకుగాను శిక్షణా శిబిరమును నెలకొల్పుటకు అంగీకారము తెల్పినందున అందుకుగాను చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, పటమట నందు గల ఖాళీ స్థలమును కేటాయించవలసినదిగా కోరినారు.

దీనిపై పట్టణ ప్రణాళికా విభాగం వారు సదరు స్టేడియమునకు దక్షిణం వైపు సుమారు 4000 చ.గ.ల స్థలం కలదనియు ప్రస్తుతం రైతు బజారు యొక్క షెడ్డులు రిపేరు నిమిత్తం ఈ స్థలమును రైతు బజారు వారికి కేటాయించినారు. రైతు బజారు షెడ్డులు రిపేరు పూర్తి అయిన పిదప సదరు స్థలమును వాలీబాల్ అసోసియేషన్ వారికి శిక్షణ నిమిత్తం తాత్కాలికముగా కేటాయించవచ్చునని తెల్పినారు.

సదరు విషయముపై కౌన్సిల్ నందు సి.ఆర్. నెం.198, ది.06-08-2007 ప్రకారం పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

కౌన్సిల్ తీర్మానము నెం.173, ది.21-08-2008 ప్రకారము వాలీబాల్ అసోసియేషన్ వారిని స్టేడియం నందు శిక్షణా శిబిరములను ప్రస్తుతము 3 నెలలపాటు నిర్వహించుకొనవలసినదిగా తెల్పుతూ శిక్షణకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును ఇవ్వవలసినదిగా కోరినారు.

సదరు కౌన్సిల్ కోరిన విధముగా శ్రీ ఎ.రమణా రావు గారు ప్రాజెక్టు రిపోర్టును సమర్పించినందున వాలీబాల్ శిక్షణా శిబిరములను అనుమతి ఇవ్వవలసినదిగా తెల్పుచూ తగు చర్యలు నిమిత్తం కౌన్సిల్ ముందు ఉంచడమైనది. (ఆర్.సి.జి2-40416-1/07).

**7/372-** శ్రీమతి జె.శారద, సూపరింటెండెంట్‌గా విజయవాడ నగరపాలక సంస్థ యందు అకౌంట్సు సెక్షనులో పనిచేయుచున్నది. ది.30-9-2008న శ్రీమతి జె.శారద, సూపరింటెండెంట్ తన యొక్క కుటుంబ పరిస్థితుల దృష్ట్యా విధులను సక్రమముగా నిర్వర్తించ లేకపోవుచున్నానని, కావున ది.31-12-2008 నుండి స్వచ్ఛంధముగా పదవి నుండి వైదొలగుటకు అనుమతించవలసినదిగా ఆఫీసు వారిని కోరియున్నారు. ఆమె సర్వీసు పుస్తకము ననుసరించి ఆమెకు ది.30-6-2010 వరకు సర్వీసు వున్నది. ఆఫీసు వారు ఆమె యొక్క స్వచ్ఛంధ పదవీ విరమణ గురించి మరియొకసారి పునరాలోచించుకొనవలసినదిగా తెలియజేయటమైనది. దరిమిలా ఆమె ది.15-10-08న ఆఫీసు వారిచ్చిన నోటిసునకు తను స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొనియున్నానని, ది.31-12-2008 సాయంత్రము నుండి స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున, శ్రీమతి జె.శారద, సూపరింటెండెంట్ ది.31-12-08 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతి మంజూరు చేయుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (ఆర్.సి.సి1-144962/08).

**8/373-** విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 17 సూపరింటెండెంట్ పోస్టులు కలవు. రాబోవు ఏప్రియల్,2009 నాటికి ఈ దిగువ తెలిపిన సూపరింటెండెంటులు సర్వీసు నుండి పదవీ విరమణ చేయవలసియున్నది :

| వరుస నెం. | పేరు | పదవీ విరమణ చేయు తేది |
|---|---|---|
| 1. | శ్రీమతి కె.రమాదేవి | 31-12-2008 |
| 2. | శ్రీమతి జె.శారద | 31-12-2008 (స్వచ్ఛంధ పదవీ విరమణ) |
| 3. | శ్రీమతి యస్.యల్.మరియమ్మ | 31-03-2009 |
| 4. | శ్రీ యన్.బాబూరావు | 31-04-2009 |

కావున, భవిష్యత్తులో రాబోవు ఖాళీలను భర్తీ చేయుటకు, సూపరింటెండెంట్ పోస్టుకు ఫీడర్ కేటగిరి అయిన సీనియరు అసిస్టెంట్‌ల నుండి భర్తీ చేయవలసివున్నది.

కావున, యీ దిగువ పేర్కొనబడిన సీనియర్ మోస్టు సీనియర్ అసిస్టెంట్లు 10 మందిని ప్యానలు నందు వుంచుచూ, సదరు ప్యానలును ఆమోదించుటకు కార్పోరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

సీనియర్ అసిస్టెంట్ల జాబితా :

| | | | |
|---|---|---|---|
| 1) | శ్రీ కె.కృష్ణ | సీనియర్ అసిస్టెంటు | ( ఒక యింక్రిమెంటు ఒక సంవత్సరమునకు విత్-అవుట్ క్యుములేటివ్ పద్ధతిలో నిలుపుదల చేయడమైనది.) |
| 2) | శ్రీ కె.వెంకటేశ్వర రావు | సీనియర్ అసిస్టెంటు | |
| 3) | శ్రీ వి.సుధాకర్ | సీనియర్ అసిస్టెంటు | |
| 4) | శ్రీ టి.శ్రీనివాస రావు | సీనియర్ అసిస్టెంటు | |
| 5) | శ్రీ కె.వి.సత్యనారాయణ రావు | సీనియర్ అసిస్టెంటు | |
| 6) | శ్రీ ఐ. విజయలక్ష్మి | సీనియర్ అసిస్టెంటు | |
| 7) | శ్రీ బి.సాంబశివ రావు | సీనియర్ అసిస్టెంటు | |
| 8) | శ్రీ యస్.వి.యస్. ప్రసాద్ | సీనియర్ అసిస్టెంటు | |
| 9) | శ్రీ యం.రాజ్ కుమార్ | సీనియర్ అసిస్టెంటు | |
| 10) | శ్రీ బి.సంజీవ రావు | సీనియర్ అసిస్టెంటు | |

(ఆర్.సి.సి1-38970/93).

**9/374-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.యం.యస్. నెం.179, తేది: 03-07-2008 ఫైనాన్స్ (పి.సి.-3) డిపార్టుమెంట్ వారు కంటింజెంట్ వర్కర్ల యొక్క వేతనములు సవరించుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

వివరములు :

| | ప్రస్తుత వేతనము | సవరించిన వేతనము |
|---|---|---|
| క్యాజువల్ లేబర్ | Rs.66/- per day | Rs.80/- per day |
| ఫుల్ టైమ్ కంటింజెంట్ వర్కర్లు | Rs.1,716/- per month | Rs.2,080/- per month |
| పార్టు టైమ్ కంటింజెంట్ వర్కర్లు | Rs.1,071/- per month | Rs.1,298/- per month |

కౌన్సిల్ వారి తీర్మానము నెం.225 మరియు 287 తేదీ:22-08-08 నందు నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.319, తేది: 24-10-08నందు వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినది గా కోరడమైనది.

కావున సదరు జి.ఓ.యం.యస్. నెం.179, తేది: 03-07-2008ను రికార్డు నిమిత్తము మరియు సదరు జి.ఓ. ప్రకారము ది.03-07-2008 నుండి సవరించిన వేతనములు విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న పార్టు టైం మరియు ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు అమలు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి6-145065/2008).

**10/375-** ది.20-9-2008న గల నెం.ఆర్.ఓ.సి.నెం.543/2008/ఎ1 గల రీజనల్ డైరెక్టర్-కమ్-ఎప్పిలేటు కమీషనర్ వారి లేఖ యందు హెల్తు అసిస్టెంట్లు, శానిటరీ యిన్‌స్పెక్టర్లు మరియు శానిటరీ సూపర్‌వైజర్‌లకు చెందిన డ్రాఫ్టు యూనిఫైడ్ సర్వీసు రూల్స్ ప్రతిని పంపినారు. మరియు సదరు సర్వీసు రూల్స్‌ను కౌన్సిల్ వారి ముందుంచి అభ్యంతరములు ఏమైనా వున్నట్లయితే వానిని కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి పంపవలసినదిగా కోరినారు. సదరు యూనిఫైడ్ సర్వీసు రూల్సు ప్రతిని యిందుతో జతపర్చడమైనది.

అందుపై సదరు యూనిఫైడ్ సర్వీసు రూల్స్‌ను నోటీసు బోర్డు యందుంచుతూ వివిధ అసోసియేషన్లను వారి అభ్యంతరములు, సూచనలను తెలుపవలసినదిగా ది.12-11-2008 ఆర్.సి.యఫ్.13-144007/08 గల లేఖ యందు కోరడమైనది.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ శానిటరీ యిన్స్పెక్టర్ల మరియు హెల్త్ అసిస్టెంట్ల అసోసియేషన్ నుంచి ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా తెలిపినారు. ప్రెసిడెంట్, మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు హెల్త్ అసిస్టెంట్ల పోస్టుల ప్రమోషన్‌లకు అవసరమైన అర్హతలను మినిస్టీరియల్ కేటగిరీకి చెందిన కొంత మంది జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు, బిల్లు కలెక్టర్ల కేటగిరీలలోని సిబ్బంది కలిగి వున్నారనియు కావున వారికి హెల్త్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ సర్వీస్‌పై అవకాశము కల్పించవలసినదిగా అందుకు తగిన విధముగా శానిటరీ మేస్త్రీలు, పి.హెచ్. వర్కర్లకు కేటాయించిన **50 : 50** రేషియోను తగు విధముగా మాడిఫై చేయవలసినదిగా కోరినారు.

అందుపై సదరు యూనిఫైడ్ సర్వీస్ రూల్సు నందు హెల్త్ అసిస్టెంట్ల పోస్టుల ప్రమోషన్‌లకు అవసరమైన అర్హతలను కలిగియున్న జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు, బిల్లు కలెక్టర్ల కేటగిరీలలోని సిబ్బందికి కూడా ప్రమోషన్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ సర్వీస్‌పై అవకాశము కల్పించుచూ సర్వీసు రూల్సు మాడిఫై చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
**(ఆర్.సి.ఎఫ్.13-144007/08).**

**11/376-** విజయవాడ నగరపాలక సంస్థ బృంధావన్ కాలనీ, లబ్బీపేటలో గల నగరపాలక సంస్థ స్థలము నందు ప్రయివేటు పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ క్రింద రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ నిర్మాణం చేయు నిమిత్తమై ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందుంచగా వారు వారి తీర్మానము నెం.**534**, తేది: **8-2-07**లో సదరు ప్రతిపాదనను తిరస్కరించినారు. దరిమిలా సదరు విషయమును గవర్నమెంట్ వారికి విన్నవించగా, గవర్నమెంట్ వారు వారి జి.ఓ.ఆర్.టి. నెం.**1202**, తేది: **1-10-07**లో కౌన్సిల్ తీర్మానమును రద్దుపరచుచూ ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ క్రింద రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ నిర్మాణం చేయుటకు అనుమతించినారు. దరిమిలా ప్రభుత్వముచే జారీ చేయబడిన జి.ఓ.ఆర్.టి. నెం.**1202** గల ఉత్తర్వులను పునః పరిశీలించుటకు కోరిన గౌ॥ మేయరు గారి విన్నపముపై సదరు జి.ఓ.ఆర్.టి.నెం.**1202**, తేది: **1-10-07** ను కార్పోరేషన్ చట్టము నందలి సెక్షన్ **679**-ఎ ననుసరించి జారీ చేయబడినదనియు సదరు నిర్ణయముపై పునః పరిశీలనావకాశము చట్టము నందు పొందుపరచబడిలేనందున, సదరు జి.ఓ.ఆర్.టి. నెం.**1202**, తేది: **1-10-07** ఉత్తర్వులను ఉపసంహరించుట సాధ్యము కాదని తెలుపుతూ ఈ విషయమును గౌ॥ మేయరు గారికి తెలుపవలసినదిగా ప్రభుత్వం వారు కోరినారు కనుక ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన మెమో నెం.**3952/కె2/2007-4**, తేది: **29-8-08** ను రికార్డు చేయుటకును మరియు తగు సమాచారము నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచూ, వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. **(ఆర్.సి.జి2-44842/05).**

**12/377-** ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.**372**, ది.**13-11-2008**లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యము **35.796%** నుండి **42.390%** వరకు పెంచుతూ ది.**1-7-2008** నుండి **31-10-2008** వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు **01-11-2008** నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తముగా వుంచడమైనది. **(ఆర్.సి.సి1-11643/2005).**

**13/378-** గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.**391**, ది.**15-11-2008** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ **35.796%** నుండి **42.390%** వరకు పెంచుతూ, అరియర్స్ ది.**1-7-2008** నుండి **31-10-2008** వరకు నవంబరు, **2008** పింఛనుతోపాటు డిసెంబరు నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.**391**, ది.**15-11-2008** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింపు చేయుటకు గాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
**(ఆర్.సి.సి11-16603/2006).**

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

14/379- నగరంలో దీపం పథకం ద్వారా అర్హులు అయిన వార్కి వెంటనే గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

15/380- విజయవాడ 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు సాయిబాబా గుడి వీధిలో వున్న మలేరియా నిర్ధారణ కేంద్రాన్ని పునరుద్ధరించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

16/381- అజిత్ సింగ్ నగర్ ఏరియాలో ప్రతి వీధి మొదట్లో బ్లాకు నెంబర్లు తెలియచేస్తూ సిమెంటు బోర్డులు ఏర్పాటు చేయగలరని ప్రతిపాదన.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

17/382- నగరములోని వివిధ ప్రాంతములలో తగినన్ని మార్కెట్లు లేక ఆదివారములలో రోడ్ల వెంబడి జంక్షన్లలోను, కాలవకట్టలపైన అమ్మకాలు జరుపవలసి వస్తున్నందున అవసరమైన ప్రాంతాలలో ''సండే మార్కెట్లు'' ను మరియు ''పర్మినెంట్ మార్కెట్లు''ను నిర్మించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

18/383- నగరంలో వీధి దీపాల నిర్వహణా బాధ్యతలను ప్రైవేటీకరించి రియల్ ఎనర్జీ సంస్థకు అప్పగించిన అనంతరం లైటింగ్ నిర్వహణ దెబ్బతిని ప్రజలకు అసౌకర్యం కల్గుచున్నందున, ఫిర్యాదులపై సకాలంలో, సక్రమంగా స్పందించనందున ప్రైవేటు సంస్థతో కుదుర్చుకున్న అగ్రిమెంటుని రద్దుపరచి నగరపాలక సంస్థ ద్వారానే వీధి దీపాల నిర్వహణ చర్యలు అప్పగించుటకు సత్వరమే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

19/384- నగరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాలలో శిక్షణ పూర్తి చేసుకున్న వార్కి కార్పోరేషన్ ద్వారా సర్టిఫికెట్స్ మరియు సబ్సిడీ ద్వారా కుట్టు మిషన్ కొనుగోలుకు ఋణాలు యిప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

20/385- తెల్ల రేషన్ కార్డు కల్గిన వార్కి జనన, మరణ ధృవీకరణ పత్రాలను ఉచితంగా యివ్వాలని కౌన్సిల్ తీర్మానము నెం.118, తేది: 26-6-06 ఆధారంగా వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

21/386- రాష్ట్ర ప్రభుత్వ అధికారులు విదేశ పర్యటన చేయు నిమిత్తం జి.ఓ. నెం.6137 ద్వారా మన నగరపాలక సంస్థ ఖజానా నుండి డబ్బు విడుదల చేసి, ఖర్చు భరించాలని తెలియచేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు విదేశ పర్యటన చేసిన సందర్భములలో రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి గాని నగరపాలక సంస్థ నిధుల నుండి ఇవ్వరాదని ప్రతిపాదించడమైనది.

22/387- స్థానిక భగత్‌సింగ్ రోడ్డు నందు మరియు నగరంలోని ప్రధాన రహదారులు అన్నింటిలోని సైడ్ డ్రైయిన్స్‌పైన రాళ్ళువేసి వుంచాలని, పూడిక తీసే నిమిత్తం అక్కడక్కడ ఖాళీలు వుంచే ఏర్పాటు చేయాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కోరాడ రామ్మోహన రావు, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

23/388- 24వ డివిజన్ నందు ఎస్.సి., ఎస్.టి., బి.సి., తరగతులకు చెందిన ప్రజలు వివిధ చేతి వృత్తులు నిర్వహించుకొనుచూ జీతనం సాగిస్తున్నారు. స్థానికంగా వివిధ ఫంక్షన్లు నిర్వహణకు కమ్యూనిటీ హాలు లేకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున 24వ డివిజన్‌లోని నగరపాలక సంస్థ జిమ్ బిల్డింగ్ వెనుక భాగంలో ఉన్న నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణమును శాసన సభ్యులు వారి నియోజక వర్గ అభివృద్ధి నిధుల నుండి కేటాయించిన నిధులతో త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది(సంబంధిత ఫైలు నెం.ఇ4-116348/2008).

24/389– 24వ డివిజన్ నందు కొలికి తిరుపతమ్మ గారింటి వద్ద నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలం ఉన్నది. దీనిని ఆక్రమణలు జరుగకుండా డివిజన్ ప్రజలందరికీ ఉపయోగపడు విధంగా అభివృద్ధి చేయవలసి ఉన్నది. డివిజన్‌లో ప్రస్తుతం మహిళా కుట్టు శిక్షణా కేంద్రము మరియు అంగన్‌వాడి స్కూలు నిర్వహణలు, అద్దె భవనాలందు నిర్వహించుచున్నారు. కావున 24వ డివిజన్ నందు కె.తిరుపతమ్మ గారింటి వద్ద ఉన్న నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలంలో నూతనంగా బిల్డింగ్ నిర్మాణంచేసి మహిళా కుట్టు శిక్షణా కేంద్రం మరియు అంగన్‌వాడీ కేంద్రం వంటి ప్రజోపకర అభివృద్ధి కార్యక్రమముల నిర్వహణకు కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–

25/390– కర్మల భవనాలు ప్రైవేటు సంస్థలకు అప్పగించే లీజు టెండర్లను రద్దుపరచి నగరపాలక సంస్థ ద్వారానే నిర్వహించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

26/391– 59వ డివిజన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ (కంద్రిక కాలనీ) నందు పూర్తిగా పునరావాసం కల్పించబడిన కాలనీగా ఉన్నది. దీనిలో అధిక భాగం ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ తరగతులకు చెందిన పేద ప్రజలు నగర శివారు ప్రాంతంగా ఉన్న కాలనీలో నివసిస్తున్నారు. ఇక్కడ నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యం నందు డాక్టరుని బదిలీచేసి తిరిగి నియమించకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలకు గురిఅవుచున్నారు. కావున వెంటనే డాక్టరు నియామకం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/392– నగరంలో డ్వాక్రా, పొదుపు సంఘాల వారికి లింగేజి ఋణ సదుపాయాలు కల్పించడంలో నగరంలో వివిధ బ్యాంకు అధికారులతో ఏర్పడుచున్న అవరోధాలను నివారించుటకు ఋణ సదుపాయాల కల్పన చర్యలు సులభతరం చేయుటకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించి, తగు నిర్ణయం చేపట్టుటకు, సూచనలు, నిబంధనల రూప కల్పనకు తగు మార్గ దర్శకాలను రూపొందించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

28/393– నగరంలో వివిధ డివిజన్ల యందు పొదుపు సంఘాలుగా ఏర్పడి ఆరు మాసాలు పూర్తి చేసిన సంఘాలందరికీ పావలా వడ్డీకే ఋణాలు అందించే విధంగా పూర్తి చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

29/394– నగరంలో దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పొందుటకు అప్లికేషన్లు పెట్టిన వారిలో అర్హులైన వారందరికీ వెంటనే గ్యాస్ కనెక్షన్లు దీపం పథకం ద్వారా యిచ్చుటకు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

30/395– భర్త యొక్క మరణం, తాలూకా ధృవీకరణ పత్రం లేని వితంతువులకు స్థానికులచే ఇవ్వబడే 'పంచనామా పత్రం' ఆధారంగా వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన.

31/396– పొదుపు సంఘాల సభ్యులకు చేయబడిన వ్యక్తిగత ఇన్సూరెన్స్ పథకం అమలులో వున్న సభ్యులకు 'రిస్క్' జరిగిన సందర్భములో వారు చేసిన ఇన్సూరెన్స్‌ను వారి 'నామినీ'లకు అందేలా తక్షణం ఏర్పాట్లు చేయగలందులకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదన.

32/397– 53వ డివిజన్ పరిధిలోని అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలోని ప్రజలందరికీ తలలో నాలుకగా మెసిలి, అనేక అభివృద్ధి కార్యక్రమాలలో భాగం పంచుకొని ప్రజల మనిషిగా గుర్తింపు పొంది మరణించిన శ్రీ కోలా భూషణం గారిని ప్రజలు శాశ్వతంగా గుర్తించుకునేందుకుగాను లెనిన్ సెంటర్ నుండి రైల్వే ట్రాక్ వరకు గల రోడ్డుకు ''కోలా నాగభూషణం'' వీధిగా నామకరణం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**33/398-** నగరపాలక సంస్థలో సమాచార హక్కు చట్టం అమలుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**34/399-** సుమారు 40 - 50 వేల మంది నివసించే కంసాలిపేట, పాత రాజ రాజేశ్వరీ పేట మరియు న్యూ రాజ రాజేశ్వరీపేట వాసులకు ఆర్.టి.సి. సిటీ బస్ సౌకర్యం లేదు. దీని వలన విద్యార్థులు, మహిళలు, కార్మికులు పలు ఇబ్బందులకు గురిఅగుచున్నారు. ఇటీవల వేలాది ప్రజల సంతకాలతోకూడిన వినతి పత్రాన్ని ఆర్.టి.సి. ఆర్.యం., కు అందజేయగా, పాత రాజ రాజేశ్వరీ పేటకు మృత్యుకుహరంగా ఉన్న ర్యాంపును సరిచేయని యెడల బస్సు సౌకర్యం కలుగచేయలేమని చెప్పటం జరిగినది. సాంకేతికంగా పలు ఇబ్బందులు ఉన్నాయని చెప్పడం జరిగినది.

అందువలన వేలాది మంది ప్రజలు నివసించే ప్రాంతాలకు, నగరం నడి బొడ్డున ఉన్న ప్రాంతాలైన కంసాలిపేట, పాత రాజ రాజేశ్వరీపేట, న్యూ రాజ రాజేశ్వరీపేటలకు ఆర్.టి.సి. సిటీ బస్సు ప్రారంభించేందుకు వీలుగా ర్యాంపును సరిచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**35/400-** 14వ డివిజన్‌లోని గీతా నగర్ అడ్డ కట్ట దగ్గర సుమారు 15 సంవత్సరముల క్రితం నుంచి వంతెనను నిర్మించవలెననే ప్రతిపాదన ఉన్నప్పటికీ ఇప్పటి వరకు అమలుకానందున ప్రజల యొక్క అవసరాన్ని గుర్తించి త్వరగా వంతెన నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**36/401-** నగరపాలక సంస్థకు నగర ప్రజలు దీపం పథకం కొరకు అప్లికేషన్లు యిచ్చారు. అర్హులైన వారందరికీ వెంటనే యివ్వగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**37/402-** 38వ డివిజన్‌లో కొండ ప్రాంతములో నిరుపయోగంగా ఉన్న కోనేరు వల్ల నీరు నిల్వ అయి దోమలుచేరి ఆ ప్రాంత ప్రజలు అనేక రకములైన జ్వరములకు (మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ మొదలగునవి) గురై ప్రాణాలు కూడా కోల్పోవుచున్నారు. కావున, ఆ కోనేరుకు సంబంధించిన యాజమాన్య నిర్లక్ష్య వైఖరి వల్ల ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బంది కలిగించుట వలన యాజమ్యాంపై తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే కార్పోరేషన్ వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కూడా ప్రతిపాదించు చున్నాను.

శ్రీ కాశీనాద్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**38/403-** జి.ఓ. నెం.1156ను రద్దు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ చేసిన తీర్మానము (నెం.285/26-10-07) పై ప్రభుత్వము తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**39/404-** విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేయుచున్న ఎన్.ఎం.ఆర్. కార్మికులకు మినిమమ్ టైమ్ స్కేలు శాంక్షన్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.యం.యస్. నెం.823, తేది: 28-11-2008 విడుదల చేసినది. ఈ జి.ఓ.ను రికార్డు చేస్తూ ఈ ప్రభుత్వ ఉత్తర్వులు ననుసరించి ఎన్.ఎం.ఆర్. కార్మికులలో టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ కేటగిరీలలో విద్యార్హతలను పరిగణిస్తూ వారి వారి విద్యార్హతలనుబట్టి మినిమమ్ టైమ్ స్కేలు వర్తింప చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**40/405-** టెలీఫోన్ టవర్ల ఏర్పాటు విషయమై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.యం.యస్. నెం.183 (తేది: 27-2-2008)ను అమలు జరుపుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని, టవర్ల వలన ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం నివారించేందుకు, ప్రజల ఆరోగ్య భద్రతకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**41/406-** 9వ డివిజన్‌లో కరెంటు పోల్స్ షుమారుగా 30 సంవత్సరములనాడు వేసినవి. అప్పటి నుంచి రబ్బిషు రోడ్లువేసి మెటల్ రోడ్లువేసి చివరకి సిమెంటు రోడ్లు వేయుట వలన, రోడ్లు అన్నీ చాలా హైట్ లేచినవి, వాని వలన కరెంటు లైన్సు అన్నీ చాలా క్రిందకు వచ్చినవి. అందువలన ప్రజలు భయపడుచున్నారు. ఈ కరెంటు స్థంభాలు మార్చి హైటు స్థంభాలు వేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్, 5వ వార్డు మరియు శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు, 6వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

**42/407-** విజయవాడ నగరపాలక సంస్థ ''ప్రథమ మేయరు''గా (1981-83) మరలా 1995-2000 సం.ములలో రెండుసార్లు మేయరుగా నగరాభివృద్ధికి విశేష సేవలంది ప్రజారంజకంగా పరిపాలించి అన్ని వర్గాల, పక్షాల ఆదరాభిమానాలు చూరగొన్న శ్రీ టి.వెంకటేశ్వర రావు గారి గౌరవార్థం 5, 6 డివిజన్ల కూడలి అయిన కారల్‌మార్క్సు రోడ్డులోని చుట్టుగుంట సెంటర్‌ను ఇక నుండి ప్రథమ మేయరు ''శ్రీ టి.వెంకటేశ్వర రావు సెంటర్'' గా నామకరణం చేయాలని ప్రతిపాదిస్తూ, ఆ స్థాయికి తగిన విధంగా ఆ సెంటర్‌ను తీర్చిదిద్దుటకు అవసరమైన ''పేరు బోర్డులు'' లైటింగ్, సర్కిల్‌ను అలంకరణ ఏర్పాటు చేయుటకు సత్వర చర్యలు తీసికొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**43/408-** కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సి.ఎ.జి) నివేదికలో శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థతో విజయవాడ నగరపాలక సంస్థ చేసుకున్న ఒప్పందం తీరు, దాని అమలు విధానం, షరతుల ఉల్లంఘనలు తదితర అంశాలలో కాగ్ పేర్కొన్న లోపాల ఆధారంగాను మరియు ఈ సంస్థ వలన స్థానిక ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పు వాటిల్లుచున్న దృష్ట్యాను ఈ సంస్థతో చేసుకున్న లీజు ఒప్పందాన్ని రద్దుపరచి, శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్ లిమిటెడ్ కంపెనీని ప్రజల నివాసాల దగ్గర నుండి తొలగించి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**44/409-** 58వ డివిజన్‌లో ఉడా కాలనీని కార్పోరేషన్‌లో విలీనం చేశారు. కానీ ఆ ఏరియాకి ఇంత వరకు మంచినీటి పైపు లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి సౌకర్యము లేదు. అధికారులకు కూడా వివరించటము జరిగింది. ఆ ఏరియాలో మంచినీటి పైపు లైన్లు, డ్రైనేజీ సౌకర్యములు కల్పించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**45/410-** నగరపాలక సంస్థ ప్రథమ మేయరు టి.వి. గారు రచించిన ''విజయవాడ సమగ్ర దర్శిని'' గ్రంథాన్ని నగరపాలక సంస్థలో విద్యాలయాలకు, గ్రంథాలయాలలో వుంచేందుకుగాను సదరు పుస్తకాలని కొనుగోలు చేయాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

46/411- 14, 15, 16 డివిజన్‌ల నుంచి వెళుతున్నటువంటి మురికి వాటర్ ముకేష్ గుప్తా నగర్‌లో వున్నటువంటి మెయిన్ అవుట్ ఫాల్ డ్రైన్ నుంచి వెలువడుతున్నాయి. ఆ అవుట్ ఫాల్ డ్రైన్ యొక్క ఎడమ, కుడి వైపు వున్నటువంటి గోడలు కూలి పోయినవి. అక్కడ గోడ కూలడం వలన చెత్తా చెదారం మురికినీరు నిలిచి యుండడం వలన స్థానిక ప్రజలకు చాలా ఇబ్బందిగా, చాలా మంది అనారోగ్యం పాలగుచున్నారు. కావున, అవుట్ ఫాల్ డ్రైన్ యొక్క గోడలు కట్టి దానిని రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. గతంలో కూడా ప్రతిపాదన పెట్టియున్నా దీనికి ఆమోదం కూడా అయినది. కానీ దానిని అమలుపరచలేదు. కావున వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/412- 15, 16, 14 డివిజన్‌లలో గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయాలు లేక ప్రసూతి వైద్యశాలలు లేక ప్రసూతి హాస్పిటల్ కావాలని ప్రజాపథంలో ఎం.ఎల్.ఏ., గారి దృష్టికి స్థానిక కార్పోరేటర్‌గారు, ప్రజలు తీసుకువెళ్ళగా, ఈ డివిజన్‌లు బాగా స్లమ్ ఏరియాలు అయినందున ఎం.ఎల్.ఏ., నిధుల నుండి ఇక్కడ ప్రసూతి వైద్యశాలలు ఏర్పాటు చేయడం 12 లక్షలతో పూర్తి అయినది. దీనికి డాక్టర్స్‌ని, స్టాఫ్‌ని వెంటనే నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

48/413- నగరపాలక సంస్థ ద్వారా ఇళ్ళ స్థలాలు కేటాయించిన అజిత్‌సింగ్ నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతముల వారికి బ్యాంకు లోను కొరకు కార్పోరేషన్ నుండి జి3-42370/2006, తేది: 25-7-06 ద్వారా ఎన్.ఓ.సి. యివ్వడమైనది. అయిననూ బ్యాంకు వారు ఎన్.ఓ.సి. కార్పోరేషన్ నుండి తీసుకురమ్మని ప్రజలను కోరుచున్నారు. కనుక విజయవాడ నగరములో వున్న అన్ని బ్యాంకుల వార్కి పై సర్క్యులర్ పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

49/414- నగరపాలక సంస్థ పరిధిలో వీధి లైట్లు వెలుగుట లేదు అని కార్పోరేషన్ వార్కి పోల్ నెంబర్లతో సహా సమాచారము ఇస్తున్నాము. కానీ ఐదు ఆరు రోజుల వరకూ ఎవ్వరూ స్పందించుట లేదు. గతములో మాదిరిగా వెంటనే లైట్లు వెలిగించుటకు తగిన చర్యలు తీసుకొనగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

50/415- విజయవాడ నగరపాలక సంస్థలో గత 15 నుండి 20 సం.ములుగా 206 మంది వివిధ క్యాడర్స్ నందు యన్.యం.ఆర్స్.గా నేటికీ పనిచేయుచున్న వారికి మినిమమ్ టైం స్కేలు శాంక్షన్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.యం.యస్. నెం.823, తేది: 28-11-08 న జారీ చేసినది.

కావున, సదరు జి.ఓ.ను రికార్డు చేయుచూ, విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఎన్.ఎం.ఆర్స్. అందరకూ వారి వారి క్యాడర్ల మరియు అర్హతల ఆధారంగా వివిధ క్యాడర్స్ (ఆయా క్యాడర్లలో ఖాళీలతో నిమిత్తము లేకుండా)లో గల మినిమమ్ టైం స్కేల్సును నిర్ణయించుటకు చర్యలు తీసుకొనవలసినదిగాను (ప్రస్తుతం వాళ్ళకు చెల్లిస్తున్న వేతనములతో పోల్చినట్లయితే అదనపు భారము ఏమియునూ వుండదు). కావున, వివిధ క్యాడర్స్‌లో గల బేసిక్ పే ను; డి.ఎ.ను; ఇంక్రిమెంట్స్‌ను మరియు ప్రస్తుతము రెగ్యులర్ ఎంప్లాయీస్‌కు చెల్లించుచున్న ఇంటీరిమ్ రిలీఫ్ ('పే' కు సంబంధించినది)ను; సి.ఎల్స్; మరియు ఇ.ఎల్.ను వర్తింప చేయవలసినదిగానూ మరియు ప్రస్తుతము అందరు ఎన్.ఎం.ఆర్స్‌ను వారు కొనసాగుతున్న విభాగములలోనే ఆయా కేడర్ల నందు కొనసాగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,

ది.29-12-2008 సోమవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

**51/416-** మున్సిపల్ సాలిడ్ వేస్ట్ నిర్వహణకు, వ్యాపార సంస్థలు మరియు యిళ్ళ నుంచి యూజర్ ఛార్జీ వసూలు చేయుట గురించి సుప్రీమ్ కోర్టు వారి ఆదేశముల మేరకు మున్సిపల్ సాలిడ్ వేస్ట్ రూల్సు 2000 ప్రకారము నిర్వహించ వలెనన్న చెత్త నిర్వహణ ఖర్చులు అనూహ్యముగా పెరిగినందున ఖర్చు టన్నుకు రూ.600/-లు, రాబడి (డి అండ్ ఓ ట్రేడ్ రూపేణా మరియు కన్సెర్వెన్సీ టాక్స్ ద్వారా) రూ.200/-లు అయినందు వలన భవిష్యత్తులో చెత్త నిర్వహణ వ్యయము యింకనూ పెరగనున్నందున ఆపరేషన్ మరియు మెయింటనెన్స్‌కు సరిపడు ధనము నగరపాలక సంస్థపై అధిక భారము పడకుండా సమకూర్చుకొనవలసిన ఆవశ్యకత వున్నది.

అందువలన యూజర్ ఛార్జెస్ రూపేణా, వ్యాపార సంస్థల నుండి (డి అండ్ ఓ ట్రేడ్ పరిధిలోనికి వచ్చు) మరియు యింటి యజమానుల నుంచి కూడా వసూలు చేయవలెనని నిర్ణయించి రుసుమును రాబట్టు విధమును కౌన్సిల్ వారి ముందు వారి ఆమోదము కొరకు వుంచడమైనది. నగరములో గల 21,053 వ్యాపార సంస్థల నుంచి మరియు 1,57,214 హౌస్ అసెస్‌మెంట్స్‌ను వివిధ తరగతులుగా విభజించి వారిపై మధించిన యూజర్ ఛార్జెస్ క్రింది విధముగా పట్టికలో తెలుప జరిగినది.

వ్యాపార సంస్థలు - యూజర్ ఛార్జెస్ - ప్రజారోగ్య శాఖ

| క్రమ సంఖ్య | వాణిజ్యపరమైన యూనిట్ల సంఖ్య | నిర్దేశించబడిన రేటు నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ సంవత్సరమునకు రూ.(లక్షలలో) |
|---|---|---|---|---|
| 1 | 9,340 | 50/- | 4,67,000/- | 56,04,000/- |
| 2 | 7,808 | 100/- | 7,80,800/- | 93,69,600/- |
| 3 | 1,467 | 200/- | 2,93,400/- | 35,20,800/- |
| 4 | 1,564 | 500/- | 7,82,000/- | 93,84,000/- |
| 5 | 747 | 1,000/- | 7,47,000/- | 89,64,000/- |
| 6 | 13 | 1,500/- | 19,500/- | 2,34,000/- |
| 7 | 114 | 2,000/- | 2,28,000/- | 27,36,000/- |
| Total : | 21,053 | | 33,17,700/- | 3,98,00,000/- |

యింటి పన్ను - యూజర్ చార్జెస్ - రెవిన్యూ శాఖ

| క్రమ సంఖ్య | స్లాబ్ | అసెస్‌మెంట్ సంఖ్య | ప్రతిపాదించిన రేటు శాతములో | షుమారు యూజర్ ఛార్జెస్ నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ సంవత్సరమునకు రూ. (లక్షలలో) |
|---|---|---|---|---|---|
| 1 | 0-400 | 81,714 | 5% | 5/- | 16,00,000/- |
| 2 | 400-800 | 30,000 | 10% | 10/- | 36,00,000/- |
| 3 | 800-1200 | 15,500 | 20% | 35/- | 62,00,000/- |
| 4 | Above 1200 | 30,000 | 30% | 75/- | 3,00,00,000/- |
| Total : | | 1,57,214 | | | 4,14,00,000/- |

(ఆర్.సి.ఎఫ్.1-163019/2008)

52/417- కౌన్సిల్ వారి తీర్మానము నెం.299, తేది: 24-10-2008ను చదవడమైనది.

జి.ఓ.యం.ఎస్. నెం.572, తేది: 8-11-2008 మరియు నెం.810, తేది: 13-11-2007 నందు డా॥ పి.వి.రమణ మూర్తి, మెస్సర్స్ ఆంధ్రా హాస్పిటల్స్ వారికి సి.వి.ఆర్. స్కూలు ప్రాంగణములో ఆంధ్రా హాస్పిటల్స్ ప్రక్కన క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణమునకు 700 చ.గ.ల స్థలమును వారి స్వంత ఖర్చులతో నిర్మించుకొనుటకు 12 సంవత్సరములకు, సంవత్సరమునకు 10 లక్షల చొప్పున 3 సంవత్సరములకు ఒకసారి లీజు మొత్తమును 33 1/3% పెంపుదలపై లీజుకిచ్చుటకు ఉత్తర్వులు జారీ చేయబడినందున కౌన్సిల్ వారి తీర్మానము నెం.522, ది.6-1-2007; నెం.293, తేది: 28-12-2007 నందు రికార్డు చేయడమైనది.

తదుపరి డా॥ పి.వి.రమణ మూర్తి, చీఫ్ ఎగ్జిక్యూటివ్, మెస్సర్స్ ఆంధ్రా హాస్పిటల్స్ వారి లేఖ తేది: 23-11-2007 నందు ఎలాట్ చేసిన ఖాళీ స్థలము యొక్క లీజు మొత్తము చాలా ఎక్కువగా ఉన్నందున, లీజు కాలము ముగిసిన పిదప నగరపాలక సంస్థకు అప్పగించవలసియున్నందున మరియు సదరు క్యాన్సర్ హాస్పిటల్ పేదలకు ఉచిత సేవలు అందించబడుననియూ, అందుపై ఈ క్రింది తెలిపిన విషయము లలో సడలింపు యివ్వవలసినదిగా కోరినారు.

1. 3 సంవత్సరములకు ఒకసారి 33 1/3 % నుండి 10%కు తగ్గించుట.
2. లీజు కాలము 12 సంవత్సరముల నుండి 25 సంవత్సరములకు పొడిగించుట.

సదరు లేఖపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ ఆంధ్రప్రదేశ్ వారి మెమో నెం.25456/కె2/2007-1, తేది: 6-2-2008 నందు సదరు లీజు పొడిగింపు మరియు 3 సంవత్సరములకు ఒకసారి అద్దె పెంపుదల విషయములలో నూతనముగా కౌన్సిల్ వారి తీర్మానముతో ఒక రిపోర్టు పంపవలసినదిగా కోరినారు. సదరు విషయములు కౌన్సిల్ వారి ముందుంచగా వారి తీర్మానము నెం.13, ది.4-4-2008 ప్రకారము సదరు హాస్పిటల్ వారికి కేటాయించిన 700 చ.గ.ల ఖాళీ స్థలము యొక్క లీజు కాలము 12 సంవత్సరముల నుండి 25 సంవత్సరములు పొడిగించుచూ లీజు మొత్తము ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి 33 1/3% నుండి 10%కు తగ్గించుచూ తీర్మానించడమైనది.

సదరు తీర్మానము ప్రకారము ప్రభుత్వము వారిని తగు చర్యల నిమిత్తము కోరగా, ప్రభుత్వము వారి జి.ఓ.ఆర్.టి.నెం.1189, తేది: 18-8-2008 నందు సదరు 700 చ.గ.ల స్థలము లీజు కాలము 12 సంవత్సరముల నుండి 25 సంవత్సరములకు పెంపుదలపై జి.ఓ.యం.యస్. నెం.535 యం.ఏ., తేది: 7-7-98 నందు పొందుపరచిన నిబంధనలకు లోబడి లీజు కాలము పొడిగించడమైనది మరియు మూడ సంవత్సరములకు ఒకసారి లీజు మొత్తము 33 1/3% నుండి 10% కు తగ్గించుటకు తిరస్కరించడమైనది.

కమీషనరు గారి ప్రతిపాదనపై ప్రభుత్వము వారి అవగాహన అనంతరము ఆంధ్రా హాస్పిటల్స్ వారు సదరు హాస్పిటల్ ఛారిటబుల్ పద్ధతిపై ఉన్నందున ఒక ప్రత్యేక కేసుగా భావించి ప్రభుత్వము వారు జి.ఓ.ఆర్.టి. నెం.1800, తేది: 18-12-2008 నందు సదరు హాస్పిటల్ లీజు మూడు సంవత్సరముల తరువాత లీజు మొత్తము 33 1/3%కు బదులు 10%కు తగ్గించుచూ జి.ఓ. నెం.535 యం.ఏ., తేది: 7-7-98లో గల నిబంధనలు సడలించడమైనది. సదరు లీజుదారుడు లీజు పిరియడ్ ముగిసిన అనంతరము లీజు స్థలమును ఖాళీ చేయవలయును. ఎటువంటి లీగల్ అవరోధములు కలుగజేయరాదు. లీజుదారుడు ఏ విధమైన అదనపు కట్టడములు కట్టవలసినచో ప్రభుత్వము వారి అనుమతి లేకుండా నిర్మించరాదు. భవిష్యత్తులో లీజుదారు వ్యతిరేకమైన చర్యలు అవలంభించినచో అద్దెను మార్పు చేయుటకు ప్రభుత్వము వారికి అధికారము కలదు.

సదరు జి.ఓ.ఆర్.టి. నెం.1800, తేది: 18-2-2008 నందు మూడు సంవత్సరముల తదుపరి 33 1/3 % నుండి 10%నకు అద్దె తగ్గించుచూ జారీ చేసిన ఉత్తర్వులను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ7-6460/2001).

**53/418-** విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న **206** యన్.యం.ఆర్‌లకు మినిమమ్ టైమ్ స్కేలు మంజూరుచేస్తూ జి.ఓ.యం.యస్. నెం.**823**, తేది: **28-11-2008** ద్వారా సెక్రటరీ టు గవర్నమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ వారు జి.ఓ. జారీ చేసియున్నారు.

సదరు జి.ఓ.ను కౌన్సిల్ వారి ముందు రికార్డు నిమిత్తము ఉంచుటకు మరియు సదరు టైమ్ స్కేలును **206** యన్.యం.ఆర్.లకు వర్తింప చేయుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి5-**5409/93**).

**54/419-** విజయవాడ నగరములో అమలు జరుగుచున్న బస్ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ (BRTS) జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ పథకము (JNNURM) క్రింద భారత ప్రభుత్వము వారు మెరుగైన రవాణా సౌకర్యములు అందించుటకు రూ.**152.64** కోట్లు మంజూరు చేసియున్నారు. సదరు BRTS రోడ్డు **15.60** కి.మీ. పొడవు కలిగి అమలు అవుచూ వివిధ దశలలో వున్నది.

భారత ప్రభుత్వము వారు, అర్బన్ మాస్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారి ద్వారా BRTS సిస్టమ్ చక్కగా అమలు చేయుట కొరకు, Study tour ను BRTS సిస్టమ్‌పై అవగాహన పెంపొందించుకొనుటకు BRTS సిస్టమ్‌ను తెలుసుకొనుటకు ది.**26-10-2008** నుండి **9-11-2008** వరకు మెక్సికో, బ్రెజిల్, కొలంబియా మొదలగు దేశములకు విజ్ఞాన టూరుకు లేఖ నెం.K / 14011 / 43 / 2008, UT, Ministry of Urban Development, Urban Transport Division, Government of India, New Delhi వారు ది.**11-08-2007** నందు ఏర్పాటు చేసియున్నారు.

అందుపై ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంటు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి మెమో నెం.**2990**/హెచ్.**1/2006-15**, ది.**8-10-2008** నందు మరియు చీఫ్ సెక్రటరీ, జి.ఎ.డి. వారు జి.ఓ.ఆర్.టి. నెం.**6137**, ది.**22-10-2008** నందు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారిని మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంటు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ వారి విదేశీయాన ఖర్చులను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారిని భరించవలసినదిగా తెల్పియున్నారు. కావున సదరు విషయము రికార్డు నిమిత్తము కౌన్సిల్ ముందు వుంచడమైనది. (Rc.No.EE-V / 138351 / 08)

**55/420-** ప్రభుత్వము వారు తమ ఉత్తర్వులు నెం.**816**, ది.**26-11-08**లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (BRTS) విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అమలు చేయుటకు స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) విధానము ఫామ్ చేయుచూ ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.**816**, ది.**26-11-2008**ను సమాచారము మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి7-**160757/2008**).

**56/421-** ప్రభుత్వము వారు తమ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.**183**, ది.**27-2-2008**లో అన్ని సెల్యులార్ కంపెనీలు టెలీ సర్వీసెస్ మరియు టెలికం కంపెనీలు మరియు ఇతర కంపెనీలు తమ తమ సంస్థలు ఇప్పటికే ఏర్పాటు చేసిన మరియు ఏర్పాటు చేయదలచిన టవర్స్, బేస్ ట్రాన్స్ రిసీవింగ్ స్టేషన్స్, మొబైల్ నెట్ వర్క్ ఎక్విప్‌మెంట్ మొదలగు వాటికి స్థానిక సంస్థల నుండి నిర్దిష్టమైన నిబంధనలపై అనుమతి పొందవలసినదిగా ఆదేశిస్తూ జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.**183**, ది.**27-2-08**ను సమాచారము నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.నెం.జి7-**39039/08**).

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**57/422-** నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలలో ''నగరపాలక సంస్థచే పట్టాలు మంజూరు చేయబడి రిజిస్ట్రేషన్ సౌకర్యం'' కలిగి వున్న లబ్దిదారులకు వారి వారి అవసరాల నిమిత్తం మన నగరపాలక సంస్థ నుండి ఎన్.ఓ.సి.లను ఇవ్వవలసిందిగా ప్రతిపాదన.

శ్రీమతి వీరమాచనేని లలిత, 43వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**58/423-** 43వ డివిజన్‌లో గల సుందర్ నగర్ కాలనీలో గల ''చేపల మార్కెట్''కి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేనందున ఈ మార్కెట్‌కు ''బొమ్మసాని నారాయణ రావు'' గారి పేరు పెట్టవలసినదిగాను, ఈయన గత కాలములో కార్పోరేటర్‌గా పనిచేసియున్నారు. కావున, 43వ డివిజన్‌లో ఆయన పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నూకల నాగేశ్వర రావు, 39వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**59/424-** గాంధీజీ మున్సిపల్ హైస్కూలు చరిత్ర గల పాఠశాల. అందులో 9వ డివిజన్ నుండి వచ్చే మురుగు నీరు భూగర్భ డ్రైనేజి పంపింగ్ స్టేషన్ ఈ పాఠశాల నందు ఏర్పాటు చేయుచున్నారని తెలిసినది. దీని వలన అక్కడ చదువుచున్న 3000 మంది విద్యార్థినీ విద్యార్థులకు చాలా ఇబ్బందికరముగా వుండును. ఈ గ్రౌండ్ నందు ప్రతినిత్యం ప్రజలు వాకింగ్ చేయుట మరియు ఆట స్థలముగా ఉపయోగించుచున్నారు. ఈ పంపింగ్ వలన చాలా ఇబ్బందికరము. ప్రజలకు అసౌకర్యము కలుగును. వెంటనే వేరే ప్రదేశమునకు మార్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**60/425-** నగరములోని వీధి దీపాల నిర్వహణ సరిగా లేనందున, ప్రైవేటు వారికి అప్పగించినందున, ప్రైవేటు వారితో చేసుకొన్న ఒప్పందాన్ని రద్దుచేసి (రియల్ ఎనర్జీతో) వీధి దీపాల నిర్వహణను మెరుగుపర్చవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**61/426-** 56వ డివిజన్ వాంబే కాలనీ నందు షుమారు 30,000 మంది నివాసం వుంటున్న వారిలో ఎక్కువ మంది యువకులు వున్నందున వారు వ్యాయామం చేసుకొనుటకుగాను జిమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**62/427-** 56వ డివిజన్ వాంబే కాలనీలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం., ఇళ్ళ మరమ్మత్తుల నిమిత్తం మంజూరైన కేంద్రం నిధులు రూ.7,50,00,000/-లు, డి.పి.ఆర్. ప్రజెంటేషన్‌కు ముందే కొంత మంది లబ్దిదారులు తమ ఇళ్ళను అప్పుచేసి మరమ్మత్తు చేసుకున్నందున, వారికి మరమ్మత్తుల నిధులు వర్తించవు అనుచున్నారు. కావున వారిని కూడా పరిగణలోనికి తీసికొని ఇళ్ళు బాగు చేయించుకొన్న వార్కి కూడా సదరు నిధులను ప్రతి ఇంటికి రూ.20,000/-లు మంజూరు చేయవలసిందిగాను మరియు అట్లు కాని పక్షములో వారి ఇంటి లోను కు జమచేసి బ్యాంకు లోను రద్దు చేయించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**63/428**– కృష్ణా నది కరకట్టకు ఆనుకున్న తారకరామా నగర్, రణదీవెనగర్, భూపేష్ గుప్తా నగర్, మొదలగు ప్రాంతాలలో పక్కా ఇళ్ళు నిర్మించుకొని వీరు షుమారు **20, 30** సం.ముల నుండి జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి కరెంటు, వాటరు ఏర్పాటు చేసుకొనుటకు, లెట్రిన్స్ కట్టుకొనుటకు తప్పనిసరిగా అధికారులు ఇంటి పన్నును అడుగుచున్నారు. ఈ యొక్క ప్రాంతాలలో నివసించుచున్న ప్రజలు ఈ యొక్క ఇంటి పన్నులు లేక చాలా ఇబ్బందులకు గురిఅవుచున్నారు. కావున, ప్రజల యొక్క ఇబ్బందులను గుర్తించి వీరికి ఇంటి పన్నులు వేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**64/429**– చలసానినగర్ (రాణిగారి తోట)తోపాటు పరిసర ప్రాంతాలలో సుమారు యాభై వేల మంది నివసిస్తున్నారు. వీరిలో అధిక శాతం రోజువారీ కూలీ పనులు, చిరు వ్యాపారులు చేసుకొని జీవనం గడుపుతున్న పేద, సామాన్య ప్రజానీకం జీవనం సాగిస్తున్నారు. వీరు పెళ్ళిళ్ళు వంటి శుభకార్యాలు నిర్వహించుకోవాలంటే స్థానికంగా ఎటువంటి సదుపాయాలు లేక దూర ప్రాంతాలకు తరలి వెళ్ళాల్సి వస్తోంది. పైగా ప్రైవేటు కళ్యాణ మంటపాలకు వెళ్ళటం అత్యంత ఆర్థిక భారంతో కూడుకున్నది. ప్రజలెదుర్కొంటున్న ఈ ఇబ్బందుల దృష్ట్యా గత కౌన్సిల్, గత సం.ములో కౌన్సిల్ దృష్టికి తీసుకు వెళ్ళగా, ఆఫీసు రిమార్కులకు పంపటం జరిగినది.

ప్రజల ప్రయోజనార్థం కళ్యాణ మండపం (కమ్యూనిటీ హాలు) జన సామర్థ్యమునకు అనుగుణంగా వారికి అనుకూలంగా ఉండే రీతిలో 16వ డివిజన్ పరిధిలో గల రామాలయం వెనుక భాగంలోని ఫీడర్ రోడ్డు ప్రక్కన గల ఖాళీ స్థలములో ''జి + 1' పద్ధతిలో కళ్యాణ మంటపం (కమ్యూనిటీ హాలు) నిర్మాణాన్ని మంజూరు చేయగలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**65/430**– 57వ డివిజన్‌లో సంతోషి మాతా గుడి దగ్గర గల స్థలము నందు 7 కుటుంబముల వారు షుమారుగా 20 సం.ముల నుండి అక్కడే నివాసము వుంటున్నారు. మున్సిపల్ కార్పోరేషన్ వారికి రిజిస్ట్రేషన్ చేయుటకుగాను ఫీజులు చెల్లించియున్నారు. వెంటనే ఆ 7 కుటుంబముల వారికి రిజిస్ట్రేషన్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**66/431**–57వ డివిజన్‌లో ఎల్.బి.ఎస్. నగర్ ఏరియాలో గల ఇళ్ళలో కరంటు స్థంబములు వున్నవి. వాటిని వెంటనే ప్రక్కకు జరిపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**67/432**–57వ డివిజన్‌లో గల శానిటరీ ఆఫీసుగా వాడుకొనుచున్న భవనము శిథిలావస్థకు చేరి పడిపోవుటకు సిద్ధముగా వున్నది. కాబట్టి, అక్కడే మరొక శానిటరీ ఆఫీసును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

68/433 - విషయము: విజయవాడ నగరపాలకసంస్థ - యు.సి.డి - ఐ.కె.పి.అర్బన్ - పట్టణ పేదల ప్రాధమిక సదుపాయాల కల్పనా నిధి - ఏర్పాటు _ గురించి.

.. .. ..

విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలోని 59 వార్డులలో సుమారు 12 లక్షలు జనాభా కలరు. వీరిలో 4 లక్షల 80 వేల మంది దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. వీరిలో 3,60,000 మంది మురికి వాడలలో నివశిస్తున్నారు.

మానవ వనరుల అభివృద్ధి సూచికల ప్రకారం ప్రజా శ్రేయస్సు కొరకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై గలదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థలు తమ బడ్జెట్‌లో 40 శాతం మురికి వాడల సదుపాయాల కల్పనకు దారిద్ర్య రేఖకు దిగువన వున్న కుటుంబాల అభివృద్ధికి కేటాయించవలసి వున్నది.

పై పేర్కొన్న బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించుట కొరకు విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలోని 59 వార్డులలోను గల 12249 మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి, విస్తరణకు, సాధికారిత సాధించుటకు తగిన శిక్షణా కార్యక్రమములు ఏర్పాటు చేయుట ద్వారా బలోపేతము చేయుటకు.

- యువత నిర్వీర్యం కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకొనే విధంగా వారిని ఉత్తేజపరిచి ఉపాధి అవకాశాలు మెరుగుగా గల రంగాలను గుర్తించి, వాటిలో వారికి శిక్షణ ఇప్పించుట కొరకు.
- అనాదలైన వృద్ధులను ఆదరించుటకు.
- సమాజంలోని వికలాంగులను గుర్తించి వారికి తోడ్పాటును అందించుటకు.
- వీధి బాలలకు పునరావాసం కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయుట, స్వయం ఉపాధి కల్పనా పథకాల ద్వారా నిరుద్యోగ నిర్మూలన, బాల్వాడీ, వ్యవస్థను పటిష్టపరిచి 3 నుండి 7 సం.ల వయస్సు గల బాలలను గుర్తించి వారికి పౌష్టికాహారం, పూర్వ ప్రాధమిక విద్య అందించుటకు మార్గం సుగమం చేయుట మొదలగు కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరమున్నది.

పైన ఉదహరించిన లక్ష్యసాధనకు శాశ్వత ప్రాతిపదికన ఒక నిధిని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నది. పై కార్యక్రమాలు పటిష్టంగా అమలు పరుచుటకు మరియు తగు సూచనలు, సలహాలు ఇచ్చుటకు కార్యక్రమాల పర్యవేక్షణకు ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది.

ప్రతపాధిత కమిటి నందు సభ్యులు:

| | | |
|---|---|---|
| 1. | గౌ.మేయరు | అధ్యక్షులు |
| 2. | గౌ.డిప్యూటీ మేయరు | ఉపాధ్యక్షులు |
| 3. | కమీషనర్ | కార్యనిర్వాహణ అధ్యక్షులు |
| 4. | ప్రాజెక్టు ఆఫీసరు, యు.సి.డి. | కన్వీనర్ |
| 5. | అందరు ఫ్లోర్ లీడర్లు | సభ్యులు |
| 6. | ఇద్దరు మహిళా కార్పోరేటర్లు (గౌ.మేయరుగారి ప్రతిపాదనల మేరకు) | సభ్యులు |
| 7. | ఇద్దరు షెడ్యూలు కులము మరియు షెడ్యూల్‌జాతులకు చెందిన కార్పోరేటర్లు | సభ్యులు |
| 8. | అదనపు కమీషనర్ (జనరల్) | సభ్యులు |
| 9. | అదనపు కమీషనర్ (ప్రాజెక్టు) | సభ్యులు |

**ఈ కమిటీ పర్యవేక్షణలో పైన పేర్కొన్న అంశాలలో కృషి చేయుటకు సుమారు 2 కోట్ల రూపాయలు " పట్టణ పేదల ప్రాథమిక సదుపాయాల కల్పనా నిధిని " ఏర్పాటు చేయవలెను. ఇందుకు అవసరమైన నిధులను నగరపాలకసంస్థకు వివిధ ప్రధాన పద్దుల క్రింద వచ్చే ఆదాయం నుండి 5శాతం స్వర్ణ జయంతి రోజ్‌గార్ నిధుల నుండి మరియు స్వచ్ఛంద సంస్థలు, కార్పోరేట్ మరియు వ్యక్తిగత విరాళాల ద్వారా సేకరించుటకు ప్రతిపాదించడమైనది. నిధులను పేదల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించుట జరుగును.**

పై ప్రతిపాదనలను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.యు2-105879/08).

69/434- విజయవాడ నగరపాలక సంస్థ వారు నగరములో తయారు అవుతున్న 500 మెట్రిక్ టన్నుల చెత్తలో , శ్రీ రామ్ ఎనర్జీ ప్లాంట్‌కు 225 మెట్రిక్ టన్నులు చెత్తను పంపుచూ మిగతా 275 మెట్రిక్ టన్నులు వివిధ డంపింగ్ యార్డులకు తరలించుచున్నాము. ప్రస్తుతము విజయవాడ నందు డంపింగ్ చేయుటకు కార్పోరేషన్ స్థలము (యార్డు)లేనందున పాతపాడు గ్రామములోని క్వారీ పిట్‌లు 4 నుండి 8 మీటర్లు గల ఏవిధమైన ఉపయోగము లేనట్టి పిట్‌లను చెత్తను సాంకేతికంగా కార్పోరేషన్ అధికారలు పాతపాడు పంచాయితీ మెంబర్లును మరియు క్వారీపిట్ ఓనర్స్ తో చర్చించినారు విజయవాడ నగరపాలక సంస్థ వారు కలెక్టరు గారిని చెత్త వేయుటకు 200 ఎకరాలు స్థలము కావలెనని కోరియున్నాము.తదుపరి నున్న ప్రాంతములో పాతపాడు పంచాయితీలో కనీసము 100 ఎకరాలు క్వారీపిట్ స్థలము ( ఎందుకు ఉపయోగపడని) ను కావలెనని కోరియున్నాము. దాన్నిపై క్వారీపిట్ ఓనర్స్ తమ స్థలములో చెత్త నింపుటకు అంగీకరించి కార్పోరేషన్ వారికి నాలుగు సంవత్సరములు విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో వుంచుటకు అంగీకరించి పత్రములు సమర్పించినారు. కలెక్టరు గారు పాతపాడు క్వారీపిట్‌లలో చెత్తను సైంటిఫిక్ విధానములో వేయుటకు ఎ.పి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యములో ఒక కమిటీని వేసినారు. ఈ క్రింది విధముగా

1) 1. Environmental Engineer, Andhra Pradesh Pollution Control Board, Vijayawada.
2) Assistant Director Archeology and Museum Department.Vijayawada.
3) The Regional Director, Town & Country Planning.
4) Professor and Head of Department Civil Engineering Siddhartha Engineering College.
5) Assistant Director of Ground Water Department.
6) D.F.O. Territorial, Regional Deputy Director.

పై వారు 27-04-07 తేదీన పర్యవేక్షణ చేసి చెత్తను క్వారీ పిట్‌లలో వేయుటకు అభ్యంతరములు లేదని తెలియజేసినారు. ఎయిర్ పోర్టు అధారిటీ వారి నుండి మాత్రమే పర్మిషన్ రావలసి యున్నది.ది.09-08-07 నుండి చెత్తను పాతపాడు క్వారి పిట్ కు తరలించుట మొదలు పెట్టినారు. దీనిలో భాగంగా సర్పంచి మరియు వార్డు మెంబర్లుతో సంప్రదింపులు చేసి కొన్ని మౌళిక సదుపాయములు తమ పంచాయితీ గ్రామమునకు కల్పించవలసినదిగా కోరియున్నారు. దీన్నిపై రెండు డంపర్‌బిన్నులు, 10 మంది వర్కర్లు, పాతపాడు గ్రామపంచాయితీ లోని మున్సిపల్ కార్పోరేషన్ వారి శానిటేషన్ వాహనములు తిరుగు దారిలో మరియు పంచాయితీ గ్రామములో శానిటేషన్ అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసినాము.

విజయవాడ నగరపాలక సంస్థ వారు పాతపాడు గ్రామ పంచాయితీ కోరిక మేరకు పాతపాడు గ్రామ పంచాయితీని గ్రేటర్ విజయవాడ లో వచ్చు పంచాయితీలతో పాటు గ్రామము యొక్క మౌలిక సదుపాయములను JNNURM పథకము నందు DPR లో చేర్చి తయారుచేయవలసినదిగా ఉడా వారిని CR. No.191, dt22-08-08 ద్వారా కోరియున్నారు.

ది.12-08-08 న విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్స్ ను పాతపాడు ప్రజలు ఆపివేసియున్నారు. దీన్నిపై గౌరవనీయులైన మేయరు గారు మరియు అధికారులు పాతపాడు గ్రామ పంచాయితీ వారితో సంప్రదింపులు జరిపియున్నారు. ది. 29-10-08 న అందరు ఫ్లోర్ లీడర్ల తో గౌరవనీయులైన మేయరు గారి ఛాంబర్ నందు మీటింగ్ జరిగినది. ఆ సమావేశము నందు పాతపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు కలిపి సదుపాయములు తమ గ్రామపంచాయితీలో కల్పించుటకు కోరియున్నారు. దీన్నిపై గౌరవనీయులైన మేయరు గారు, డిప్యూటి మేయరు గారు, మరియు ఫ్లోర్ లీడర్లు ఒప్పందము చేసుకొనుట జరిగినది. వినతిపత్రములో ఈ విధముగా తెలియపరచినారు.

పాతపాడు గ్రామ పంచాయితీలోని ఎందుకూ ఉపయోగపడని క్వారీ పిట్స్ నందు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారు, చెత్తను డంపింగ్ చేయుటకు ఈ క్రింది షరతులకు అంగీకరించినచో గ్రామ పంచాయితీ తీర్మానము చేయుటకు అంగీకరించుచున్నామని పాతపాడు నందు పంచాయితీ వారు తెలిపినారు.

1. జన నివాసాలకు 5 కి.మీ దూరములో చెత్తను డంప్ చేయవలెను.
2. చెత్తను పూడ్చే విషయములో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వారి ప్రమాణాలు ప్రకారము చేయవలెను.
3. గ్రామములోని భూగర్బ జలాలను, ( బావులు, బోర్లు) ప్రతి 3 నెలలకు ఒకసారి గవర్నమెంట్ ల్యాబ్‌లలో తనిఖీ చేయించి రిపోర్టులను ప్రజలకు అందుబాటులో ఉంచవలెను.
4. యిప్పుడు చెత్తతో పూడ్చుతున్న పిట్‌లు అనగా ఆముదాల లంకలో ఊరికి దగ్గరగా ఉన్నందున ఆ ప్రాంతములో వేయుటకు వీలు లేదు.
5. చెత్తను తరలించేటప్పుడు రోడ్లు వెంటపడు వ్యర్థాలను తొలగించుట మరియు వాహనములు వెళ్లేటపుడు ఎర్పడే దుమ్ము, ధూళిని నివారించుటకు, రోడ్ల వెంట నీరును చల్లుట వగైరా చర్యలను వెంటనే తీసుకొనవలెను.
6. వాహనములను, త్రాగి నడుపుట యితర కారణాలవలన, ప్రమాదాలు సంభవించినచో కార్పోరేషన్ వారే భాధ్యత వహించవలెను.
7. పాయకాపురం నుండి పాతపాడు వరకు, సెంట్రల్ లైటింగ్ తో డబుల్ రోడ్డును ఏర్పాటు చేయవలెను.
8. గ్రామ పంచాయితీ పరిధిలో త్రాగునీటి కొరకు కొత్త ట్యాంకు నిర్మించి పైపు లైను వేసి మంచినీటిని సరఫరా చేయవలెను.
9. JNNURM నిధులతో పంచాయితీలోని, అన్ని రోడ్లను సిమెంట్ రోడ్లు వేసి సైడు డ్రైన్‌లు నిర్మించాలి.
10. గ్రామములోని అన్ని రోడ్లకు మెర్క్యురీ లైట్లను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ భాధ్యత స్వీకరించవలెను.
11. గ్రామములో పారిశుధ్యమునకు, 20 మంది సిబ్బందిని నియమించాలి.
12. గ్రామములో వెయ్యి మంది కెపాసిటి గల కమ్యూనిటి హాలు కమ్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలి.
13. ఈ ప్రాంత ప్రజల కొరకు గ్రామములో MBBS డాక్టర్ తో ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి.
14. గ్రామములో మేము సూచించిన ప్రదేశాలలో 3 పార్కులను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ భాధ్యత తీసుకోవాలి.
15. గ్రామ పంచాయితీ కార్యాలయం మరియు లైబ్రరి నూతన భవనములను నిర్మించాలి.
16. SC ఏరియాలో ఉన్న ట్యాంకు గ్రౌండ్, కమ్యూనిటి గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ నిర్మించి ఓపెన్ స్టేజి నిర్మించాలి.
17. పాతపాడు, సీతారామపురం, వెంకటాపురం, అప్పారావు పేట గ్రామాలలో బస్సు షెల్టర్‌లను నిర్మించాలి.
18. డ్వాక్రా మహిళలకు పాతపాడు శివారు వెంకటాపురంలో ఒక భవనమును, నిర్మించాలి.
19. గ్రేటర్ విజయవాడలో భాగంగా మా పంచాయితీ కాల పరిమితి 2011 ఆగస్టు వరకు కార్పోషన్ లో విలీనం చేయకూడదు.

20. కార్పోరేషన్ వారు ఈ షరతులకు అంగీకరించి మౌలిక వసతులు సక్రమంగా కల్పించినచో మరియొక్క సంవత్సరమునకు పొడిగించుకొనవచ్చును.

పైన తెలిపిన డిమాండ్లను ఏ పని ఏ కాలపరిమితి లో పూర్తి చేస్తారో పూర్తి వివరములతో మరియు కౌన్సిల్ తీర్మానము చేసి గ్రామ పంచాయితీ వారికి యివ్వవలెనని కోరినారు. సంబందిత ఒప్పందము పత్రములను మేయరు, డిప్యూటి మేయరు, స్టాండింగ్ కమిటీ ఆమోదము పత్రమును మరియు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు మునిసిపల్ కమీషనర్ మరియు అసిస్టెంట్ కమీషనర్ లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి యివ్వవలెనని కోరినారు.

ది.29-10-08 మేయరు గారి ఛాంబరులో విజయవాడ మేయరుగారు, డిప్యూటి మేయరుగారు మరియు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు అధికారులు C.M.O.H గారు, E.E.-IV గారు, E.E.-II గారు, మరియు Dy.E.E. (V) మరియు పాతపాడు గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్ గారు మరియు పంచాయితీ గౌరవ సభ్యులు, పంచాయితీ సెక్రటరీ గారు సమావేశమై ఈ క్రింది విధముగా నిర్ణయించినారు.

1 వ మరియు 4 వ అంశములు జాయింట్ కమిటీ యిన్స్పెక్షను తరువాత తగుచర్య తీసుకొనబడును.

2,3,5,6,7,11,14, మరియు 17 అంశములు ఆమోదము తెలుపటమైనది.

8 వ అంశము ప్రస్తుతము కుండావారి కండ్రిక రిజార్వాయరు నుండి నీరు యిచ్చుటకు ఆమోదించడమైనది.

9,10,12,13,15,16 మరియు 18 అంశములు JNNURM తో చేర్చుటకు D.P.R తయారు చేసి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారికి శాంక్షనుకు పంపడం.

19 వ అంశము మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో లేదు.

తదుపరి మునిసిపల్ కార్పోరేషన్ వారుమరియు పాతపాడు గ్రామ పంచాయితీ వారితో కలిపి జాయింట్ యిన్స్పెక్షన్ చేసి గ్రామమునకు దూరముగా వున్న కొండ అవతలి పిట్ (3.5 కి.మీ దూరము) చెత్తను సాంకేతికము గా వేయుటకు ఆమోదము తెలుపటమైనది. ది.19-11-08 వ తేదీన పాతపాడు గ్రామ పంచాయితీ వారు తమ తీర్మానములో క్వారి పిట్లలో చెత్తను సాంకేతికముగా ఒక సంవత్సరము పాటు వేయుటకు ఆమోదించినారు.

మేయరు గారి అధ్యక్షన జరిగిన సమావేశములో అంగీకరించిన విషయముల పై అనగా

(A) 2,3,5,6,7,11,14, మరియు 17 అంశములు ఆమోదము తెలుపటమైనది.

(B) 8 వ అంశము ప్రస్తుతము కుండావారి కండ్రిక రిజార్వాయరు నుండి నీరు యిచ్చుటకు ఆమోదించడమైనది.

(C) 9,10,12,13,15,16 మరియు 18 అంశములు JNNURM తో చేర్చుటకు D.P.R తయారు చేసి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారికి శాంక్షనుకు పంపడం.

పైన ఉదహరించిన (A), (B) మరియు (C) అంశములు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ

29/11/08 29/12

దీ.29-12-2008 సోమవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
   మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ సామంతపూడి నరసరాజు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
16. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
17. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
18. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
19. శ్రీమతి కాజా సరోజ
20. శ్రీమతి అఫ్రీన్ సుల్తానా
21. శ్రీ అడపా శేషగిరి
22. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
23. శ్రీ కోరాడ రామ్మోహన రావు
24. శ్రీ బుద్దా జగన్నాథం
25. శ్రీ యలకల చలపతి రావు
26. శ్రీ ఖాదర్
27. శ్రీ పత్తి నాగేశ్వర రావు
28. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
29. శ్రీ తాజ్‌నోత్ దాసు
30. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
31. శ్రీమతి కోళ్ళ సుధారాణి
32. శ్రీ షేక్ కరీముల్లా
33. శ్రీమతి సుఖమంచి శైలజ
34. శ్రీమతి చిలకా సలోమి
35. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
36. శ్రీ బోయి సత్యబాబు
37. శ్రీ మహదేవు అప్పాజీరావు
38. శ్రీ నూకల నాగేశ్వర రావు
39. శ్రీమతి మల్లిక బేగం
40. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
41. శ్రీ కునుకు రాజశేఖర్
42. శ్రీమతి వీరమాచినేని లలిత
43. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
44. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
45. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
46. శ్రీ మీసాల రాజేశ్వర రావు
47. శ్రీ దోనేపూడి శంకర రావు
48. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
49. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
50. శ్రీ ఎరుబోతు రమణారావు
51. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
52. శ్రీ గోగుల రమణారావు
53. శ్రీ చిగురుపాటి బాబూరావు
54. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
55. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
   పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ సంపర రామ్మోహన రావు
2. శ్రీమతి చలపాటి లలితాదేవి
3. శ్రీమతి కడియం చారమ్మ
4. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ॥ మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

సంతాప తీర్మానములు :

1) మాజీ ప్రధాని, అనుపమాన రాజకీయ నాయకుడు, సంకీర్ణ రాజకీయాలకు ఆద్యుడు, ''మాండా రాజు'' గా, సచ్ఛీలునిగా భారతదేశ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక స్థానాన్ని పదిలపరచుకున్న శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు దీ.27-11-2008న మృతి చెందినారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

2) **27-11-2008** తేదీనాటి ముంబైలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, ఆ సంఘటనలో మృతి చెందిన వీర జవానులకు మరియు దేశ, విదేశీ పౌరులకు జోహార్లు తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

**1/366** – ధృవపర్చటమైనది.

**2/367** – ప్రశ్నలు – జవాబులు.

సభ్యులందరి ఆమోదముతో ఈ క్రింది అంశమును **3**వ అంశముగా చర్చించడమైనది.

**51/416** – వాయిదా వేయడమైనది.

పై అంశమునందు సి.పి.ఐ., సి.పి.యం. మరియు టి.డి.పి. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

**3/368** – వాయిదా వేయడమైనది.

**4/369** – వాయిదా వేయడమైనది.

**5/370** – ఆఫీసు సూచన ఆమోదిస్తూ, నగరపాలక సంస్థకు చెందిన స్థలములలో, కాంప్లెక్సులపైన వివిధ రకాల టెలీఫోన్ కంపెనీలు నిర్మించిన టవర్ల నుండి రుసుము (పన్నులు) వసూలు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**6/371** – పరిశీలన నిమిత్తము వాయిదా వేయడమైనది.

**7/372** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**8/373** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**9/374** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**10/375** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**11/376** – రికార్డు చేయడమైనది.

పై అంశమునందు సి.పి.ఐ., సి.పి.యం. మరియు టి.డి.పి. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

**12/377** – రికార్డు చేయడమైనది.

**13/378** – రికార్డు చేయడమైనది.

**14/379**, **29/394**, మరియు **36/401** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**15/380** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**16/381** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**17/382** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**18/383**, **49/413** మరియు **60/425** – నగరపాలక సంస్థకు చెందిన వీధి దీపాల నిర్వహణను కార్పోరేషన్ వారే చేపట్టవలసినదిగాను, కార్పోరేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో మన సిబ్బందిచేత నిర్వహించే నిర్వహణ బాధ్యతలకు అగు వ్యయం రియల్ ఎనర్జీ సంస్థ నుండి వసూలు చేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**19/384 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**20/385 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**21/386 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**22/387 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**23/388 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.30-12-2008 మంగళవారము ఉదయం గం.10.30 ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

★★★

ది.30-12-2008 మంగళవారము ఉదయం గం.10.30ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ సామంతపూడి నరసరాజు, డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
8. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
16. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
17. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
18. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
19. శ్రీమతి కాజా సరోజ
20. శ్రీమతి అఫ్రీన్ సుల్తానా
21. శ్రీ అడపా శేషగిరి
22. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
23. శ్రీ కోరాడ రామ్మోహన రావు
24. శ్రీ బుద్దా జగన్నాథం
25. శ్రీ యలకల చలపతి రావు
26. శ్రీ ఖాదర్
27. శ్రీ పత్తి నాగేశ్వర రావు
28. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
29. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
30. శ్రీ షేక్ కరీముల్లా
31. శ్రీమతి సుఖమంచి శైలజ
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయి సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీరావు
36. శ్రీ నూకల నాగేశ్వర రావు
37. శ్రీమతి మల్లిక బేగం
38. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
39. శ్రీ కునుకు రాజశేఖర్
40. శ్రీమతి వీరమాచినేని లలిత
41. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
42. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
43. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
44. శ్రీ మీసాల రాజేశ్వర రావు
45. శ్రీ దోనేపూడి శంకర్
46. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
47. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
48. శ్రీ ఎరుబోతు రమణారావు
49. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
50. శ్రీ గోగుల రమణారావు
51. శ్రీ చిగురుపాటి బాబూరావు
52. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
53 శ్రీమతి వీర్ల వరలక్ష్మి
54 శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీమతి కడియం చారమ్మ

సభకు గౌ॥ మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

**24/389** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**25/390** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**26/391** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**27/392 మరియు 28/393** – డ్వాక్రా, పొదుపు సంఘాల లింకేజి ఋణాలు, పావలా వడ్డీ ఋణాలు తదితర ఋణాలు త్వరితగతిన మరియు సులభతరముగా అందించుటకు బ్యాంకు అధికారులతో కార్పోరేషన్ అధికారులు చర్చించి తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**30/395** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**31/396** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**32/397** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**33/398** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**34/399** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**35/400** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**37/402** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**38/403** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**39/404** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**40/405** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**41/406** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**42/407** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**43/408** – నగరపాలక సంస్థతో శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ యొక్క లీజు ఒప్పందం వివరములు మరియు కాగ్ నివేదికను తదుపరి సమావేశం ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**44/409** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**45/410** – **150** పుస్తకములు కొనుగోలు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**46/411** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**47/412** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**48/413** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**49/414** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**50/415** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**52/417** – రికార్డు చేయడమైనది.
**53/418** – రికార్డు చేయడమైనది.
**54/419** – రికార్డు చేయడమైనది.
**55/420** – రికార్డు చేయడమైనది.
**56/421** – రికార్డు చేయడమైనది.

**57/422** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**58/423** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**59/424** – విద్యార్థినీ, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

**61/426** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**62/427** – డి.పి.ఆర్.లో పొందుపరచబడిన ఇళ్ళ రిపేర్లు స్వంతముగా చేసుకొన్న వాటిని గుర్తించి అధికారులతో అంచనా వేయించి గృహ సంత్వదారుడికి సొమ్ము చెల్లించుటకు నిర్ణయిస్తూ ప్రస్తుతము పని ప్రారంభించబడి జరుగుతున్నందు వలన క్వాలిటీ పని జరుగుటకు అన్ని చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

**63/428** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**64/429** – పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**65/430** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**66/431** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**67/432** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**68/433** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
**69/434** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు రాత్రి గం.7.25 ని॥లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./– వి. రవీంద్ర,
సెక్రటరీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./– ముత్తంశెట్టి వెంకట రత్న బిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సె క్ర ట రీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.